KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...




Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 | సంచిక 177 | గురువారం 29 మే 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-




## కోవర్టులారా ఖబర్దార్..

●ప్రత్యర్థులతో చేతులు కలిపి కుట్రలు చేస్తున్నారు ● ఇప్పుడు ఎవరినీ నమ్మడం లేదు ● రాయలసీమను రతనాల సీమగా మార్చే దిశగా మా కృషి కొనసాగుతుంది: చంద్రబాబు ● కడప మహానాడు నాకు మరచిపోలేని సంఘటన ● నక్సలిజం, ఫ్యాక్షనిజం అంతం చేశాం.. ● రాష్ట్రంలో చట్టం, శాంతి కోసం పోరాటం కొనసాగిస్తాం - చంద్రబాబు

మహానాడులో సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొంత మంది ప్రత్యర్థులతో చేతులు కలిపి మన మధ్య కోవర్టులుగా ఉంటున్నారు అని ఆరోపించారు. వాళ్ళ ప్రోత్సాహంతో హత్యా రాజకీయాలు చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఇప్పుడు నేను ఎవరినీ నమ్మడం లేదు.. ఇలాంటి తప్పుడు పనులు చేసే ఏ కార్యకర్తను కూడా వదిలి పెట్టనని హెచ్చరించారు. 1995 నుంచి నేను జాతీయ అధ్యక్షుడుగా ఉన్నాను.. నా బలం నా బలగం నా కార్యకర్తలు మా నాయకులే.. నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా కడప మహానాడు జరిగింది..




## మనసున్న ముఖ్యమంత్రి

: భట్టి విక్రమార్క

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంచి మనసున్న ముఖ్యమంత్రి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. బుధవారం ఎస్సీ గురుకులాల్లో చదివిన విద్యార్థులకు అవార్డుల ప్రదానోత్సవంలో భట్టి విక్రమార్క పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద తమ ప్రభుత్వం చాలా ఖర్చు చేసిందని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిధులను గాలికి వదిలేసిందని, కానీ తాము అలా చేయడం లేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మనసున్న నాయకుడని, ప్రజల కోసం నిజంగా పని చేస్తున్నారని భట్టి పొగడ్తల వర్షం కురిపించారు. తాము మాటలు చెప్పి ఓట్లు వేయించుకోవాలని చూడటం లేదని, నిజంగా పనులు చేస్తున్నామని చెప్పారు.

## ఒక్క ఇటుక పెట్టకముందే రూ.200 కోట్లా?

● ఇది నిర్మాణమా? లేక కమీషన్ల డ్రామానా? ●రెండేళ్లలో అంచనాలు మూడు రెట్లు.. స్కూల్ నిర్మాణంలో కాంగ్రెస్ బురదిలో నడుస్తోంది ●ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరిట వేల కోట్ల దండగ: కాంగ్రెస్‌పై హరీష్ రావు ట్వీట్




యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. శంకుస్థాపన చేసింది లేదు, తట్టెడు మట్టి ఎత్తింది లేదు, నిర్మాణ వ్యయాన్ని మాత్రం కోట్లకు కోట్లు పెంచడం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట వేల కోట్లు దండుకునేందుకు కాంగ్రెస్ ఆడుతున్న మరో నాటకం ఇది' అని హరీష్ రావు విమర్శించారు.

## తెలంగాణ హైకోర్టు సీజేగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్!




తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజే)గా జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ పేరును సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది. ప్రస్తుతం త్రిపుర చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ అపరేష్ ఉన్నారు. మరోవైపు తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ బదిలీకి సుప్రీంకోర్టు కొలీజియం ఓకే చెప్పింది. ఆయనను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేస్తూ సర్వోన్నత న్యాయస్థానం కొలీజియం సిఫారసు చేసింది. జస్టిస్ రామచందర్ రావు హైదరాబాద్ వాసి. జార్ఖండ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా జస్టిస్ రాంచందర్ రావు విధులు నిర్వహించారు.

## వారితో టాయిలెట్లు కడిగించడం కుల వివక్షే.. ఎమ్మెల్సీ కవిత




●కార్మికుల తొలగింపు కాంగ్రెస్ దుర్బుద్ధికి నిదర్శనం ● పేదల పిల్లలతో పనులు చేయించడం దుర్మార్గం: ఐఏఎస్ అధికారిపై మండిపడ్డ కవిత ● గురుకుల విద్యా సంస్థలు వివక్ష కేంద్రాలుగా మారకూడదు: ఎమ్మెల్సీ కవిత

# సీఎం పదవి ఆకాశం నుంచి ఊడిపడిందా?




### కేసీఆర్ పై రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

●చదువు కాదు కులవృత్తులే కావాలన్నది గత పాలకుల దృక్కోణం ●59 వేల ఉద్యోగాల భర్తీ మా హయాంలోనే ●ఎస్సీ, ఎస్టీ, బీసీల కోసం సమానావకాశాల సమాజం కోసం మా యత్నం ● గత పాలకులు పదవుల కోసం.. మేము ప్రజల కోసం - సీఎం రేవంత్ రెడ్డి

ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థుల చదువులు వద్దని కులవృత్తులు చేసుకోవాలని మాత్రమే గత పాలకులు భావించారని అందుకే దళితులు చెప్పులు కుట్టుకోవాలని, బలహీన వర్గాలు చేపలు పట్టాలని, ట్రైబల్స్ పందులు పెంచుకోవాలంటూ పథకాలు తెచ్చారు తప్ప మీకు చదువులు చెప్పిస్తాం, మీకు రాజ్యాధికారం ఇస్తాం, మీకు రాజ్యనిర్మాణంలో భాగస్వాములను చేస్తామని చెప్పలేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశపై గత ప్రభుత్వం నీళ్లు చల్లిందని ధ్వజమెత్తారు. మాజీ సీఎం తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరొచోట పదవులు ఇచ్చుకున్నారు గానీ రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదని ధ్వజమెత్తారు. పీజీలు చేసిన యువకులు జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయారన్నారు. ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ ప్రదర్శించిన విద్యార్థులకు ఇవాళ బంజారాహిల్స్ లోని బాబూ జగ్జీవన్ రామ్ భవన్ లో సీఎం బహుమతులు అందజేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క్, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో గత పాలకులపై సీఎం విమర్శలు గుప్పించారు.

దాదాపు రూ. 25 వేల కోట్లు ఖర్చు పెట్టి రెసిడెన్షియల్ స్కూల్స్ కడుతుంటే ఇంత వెచ్చించి నిర్మాణం చేయాల్సిన అవసరం ఉందా అని ఓ రాజకీయ పార్టీకి సంబంధించిన పత్రిక రాసిందని సీఎం అన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని అధికారంలోకి వచ్చిన తొలియేడాదిలోనే ఇన్ని ఉద్యోగులు ఇచ్చిన ఏ ముఖ్యమంత్రి, ఏ ప్రభుత్వమైనా ఉంటే వారు విధించే ఏ శిక్షకైనా నేను, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సిద్ధం అని చాలెంజ్ చేశారు. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. ఉద్యోగాల భర్తీ త్వరగా పూర్తయితే ఉద్యోగం రానివారు మరో పని చూసుకుంటారన్నారు. ఉద్యోగాల భర్తీ త్వరగా జరగకుండా కొందరు కుట్రలు చేస్తున్నారని, గత ప్రభుత్వంలో గ్రూప్ -1 పరీక్షలు పెట్టి వాటి ప్రశ్నాపత్రాలు జిరాక్స్ సెంటర్లలో పల్లీ బఠాణీల్లా అమ్ముకుని వారికి కావాల్సిన వారినే పాస్ చేయించుకున్నారని ఆరోపించారు. అలాంటి వారిని అరెస్టు చేసి ఆ పరీక్షలను రద్దు చేసి కొత్త పరీక్షలు నిర్వహించామన్నారు. పరీక్షలు, ఫలితాలు వెలువరించి నియామక పత్రాలు ఇద్దామనుకున్న సమయంలో కోర్టుల్లో రాజకీయ కేసులు వేసి ఉద్యోగాల భర్తీని అడ్డుకుంటున్నారని ధ్వజమెత్తారు. నోటికాడికి వచ్చిన ముద్ద లాక్కున్నట్లుగా కేసులు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రూప్స్ ఉద్యోగాల నియామకాలను పారదర్శకంగా నిర్వహిస్తుంటే గతంలో పదేళ్ల పరీక్షలు నిర్వహించని పార్టీలో ఇవాళ నియామకాలను అడ్డుకోవాలని చూస్తున్నాయన్నారు. ఉద్యోగాలకు అడ్డుకుంటున్న వారిని ప్రజలు నిలదీయాలని పిలుపునిచ్చారు. సివిల్స్ మెయిన్స్ కు ఎంపికైన వారికి లక్ష రూపాయలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నాం. ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీల్లో ఈ ఏడాది లక్ష ఉద్యోగాలు ఇచ్చాం.అయినా ఇవి సరిపోదన్నారు.

## అంతా మీ ఇష్టమా?.. తెలంగాణ బీజేపీ నేతలకు కిషన్ రెడ్డి క్లాస్




తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్రమంత్రి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి క్లాస్ ఇచ్చారు. బుధవారం నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం లో ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎవరికి వాళ్ళ ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇష్టారీతిన మాట్లాడొద్దు అని హితవు పలికారు. పార్టీ కార్యాలయంలో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.

## పంట నష్ట పరిహారం రూ.51కోట్లు

●నిధులు విడుదల చేసిన తెలంగాణ సర్కార్ ● రాష్ట్రవ్యాప్తంగా 5,528 ఎకరాల్లో దెబ్బతిన్నపంటలు

2 లో

రాష్ట్రంలో ఇటీవల కురిసిన వడగళ్ల వాన కారణంగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో భారీగా పంటనష్టం జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో వ్యవసాయశాఖ వారు పంటనష్టం అంచనవేసి ప్రభుత్వానికి నివేదిక అందజేశారు.

## నేటి మాట

నువ్వు నిజంగా జీవితాన్ని ప్రేమిస్తుంటే.. సమయాన్ని వృధా చేయవద్దు, ఎందుకంటే జీవితాన్ని నిర్దేశించేది సమయమే



- బ్రూస్‌లీ

## మీకు నచ్చిన బుక్‌లో రాసుకోండి రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం




●ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగమే అమలవుతోంది
●వైసీపీపై కక్ష సాధింపు రాజకీయాలు
● న్యాయానికి యూనిఫాం ఉంది, అన్యాయానికి కాదు
● చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు
● వైసీపీ వచ్చిన తర్వాత రిటర్న్ గిఫ్ట్ కచ్చితంగా ఉంటుంది

మహానాడు పెద్ద డ్రామాగా అభివర్ణించారు వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్. టీడీపీ తెలుగు డ్రామా పార్టీ అంటూ కొత్త నిర్వచనం చెప్పారు. సత్తా అంటే కడపలో మహానాడు పెట్టడం కాదని.. ఇచ్చిన హామీలు నెరవేర్చడం నిజమైన సత్తా అవుతుందన్నారు. కడపలో మహానాడు పెట్టి.. జగన్‌ను తిట్టడం సత్తా ఎలా అవుతుంది..? అని నిలదీశారు. తాడేపల్లిలోని తన నివాసంలో నేడు జరిగిన వైసీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భేటీలో జగన్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ ఇంటికైనా వెళ్లి తాము ఈ పనిచేశామని టీడీపీ వాళ్ళు ధైర్యంగా చెప్పుకోగలరా..? అని ప్రశ్నించారు

## ఎన్డీఎస్ఏ నివేదిక కాదు.. అది ఎన్డీయే నివేదిక!




●మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదిక బూటకం : ఎల్ అండ్ టీ అభ్యంతరాలు నిజం చెబుతున్నాయి ● కాంగ్రెస్, బీజేపీ కుట్రలకు బీఆర్ఎస్ తలొగ్గదు ● ప్రాజెక్టుపై బురదజల్లే రాజకీయాలు మానండి ● రైతుల పంట నాశనానికి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం - కేటీఆర్

మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...

గురువారం 29 మే 2025

# సీఎం పదవి ఆకాశం నుంచి ఊడిపడిందా?..

మొదటి పేజీ తరువాయి

గత పదేళ్లు ముఖ్యమంత్రి ఎవరిని కలవలేదు. కానీ నేను అనునిత్యం మీకు అందుబాటులోనే ఉంటున్నాను. ఇది ప్రజాపాలనకు, దొరల పాలనకు ఇది తేడా అన్నారు. ముఖ్యమంత్రి అంటే ఆకాశం నుంచి ఊడిపడిన పదవి కాదు. అది అన్నివర్గాల ప్రజలు ఆశీర్వదించి ఇస్తే ఈ పదవి వస్తుందన్నారు. అందుకే మీ మధ్యలో ఉండి మీతో ఆలోచనలు పంచుకోవాలనుకుంటున్నన్నారు. సమాజంలోని అసమానతలు, రుగ్మతలను తొలగించి సమసమాజాన్ని నిర్మించేందుకు పాటుపడిన వారు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతారని అలాంటి వారి స్ఫూర్తితో ఈ ప్రభుత్వం ఏర్పడిందని సీఎం చెప్పారు. పాలితులుగా ఉన్న ఎస్సీ, ఎస్టీలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తుంటున్నామన్నారు. చాలా మంది మహనీయులకు



గుర్తింపు తెచ్చింది కులం కాదని చదువు మాత్రమేనన్నారు. బాగా చదువుకుంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని విద్యార్థులకు చదువు ఒక్కటై ఏకైక లక్ష్యంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు విడివిడిగా రెసిడెన్షియ్ స్కూల్స్ పెట్టడం ద్వారా విద్యార్థులలో ఆత్మన్యూనత భావం ఏర్పడుతుందన్నారు. దీనిపై ఆలోచన చేసి రాష్ట్ర ప్రభుత్వం ఈ దేశానికే ఆదర్శంగా ఉండేలా యంగ్ ఇండియా ఇండిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ విధానం తీసుకువచ్చామన్నారు. గతంలో ఎన్నడూ రాని అవాకాశాలను దళితులకు ఈ ప్రభుత్వ కల్పించిందన్నారు.


# రాయలసీమకు ఏ ముఖ్యమంత్రీ చేయని ద్రోహం జగన్ చేశారు

**రాయలసీమకు కేవలం రూ.2వేల కోట్లు ఖర్చు చేసిన జగన్ ప్రభుత్వం**

**చంద్రబాబు దృక్కోణం రాయలసీమ అభివృద్ధే**

**పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుతో 80 లక్షల మందికి తాగునీరు, 7.2 లక్షల ఎకరాలకు సాగునీరు**

**రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం : మంత్రి నిమ్మల**



రాయలసీమకు ఏ ముఖ్యమంత్రి చేయని ద్రోహం.. దగా.. గత ప్రభుత్వంలో జగన్ చేశారని ఏపీ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. కడపలో జరుగుతున్న మహానాడులో 'సమగ్ర సాగునీటి ప్రణాళికలతో ఉజ్వల ప్రగతి' అనే అంశంపై జరిగిన చర్చలో రామానాయుడు మాట్లాడారు. "2014-19లో తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమలో ఇరిగేషన్‌కు రూ. 12వేల కోట్లు ఖర్చు చేస్తే గత ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం రూ. 2వేల కోట్లు మాత్రమే వెచ్చించింది. ఏ ప్రాజెక్టుకూ కేటాయించని విధంగా సీఎం చంద్రబాబు.. హంద్రీనీవాకు బడ్జెట్‌లో రూ. 3,800 కోట్లు కేటాయించారు. 2025 జులై నాటికి హెచ్ఎన్ఎస్ పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు.

వర్షాలు ఎక్కువగా కురిసినప్పుడు ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి నిల్వ చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఎప్పుడూ చెబుతుంటారు. ఆయన సూచనల మేరకు రాయలసీమ రిజర్వాయర్లలో 261 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగాం. రాయలసీమను రతనాల సీమగా మార్చాలనేదే చంద్రబాబు ఆలోచన. గోదావరి నుంచి ఏటా 3వేల టీఎంసీల నీరు వృథాగా సముద్రంలోకి పోతోంది. అందులో నుంచి 200 టీఎంసీల నీరు తీసుకొని తెలుగు తల్లికి జలహారతి కింద 3 దశల్లో పోలవరం - బనకచర్ల ప్రాజెక్టు పూర్తి చేస్తే 80లక్షల మందికి తాగునీరు లభిస్తుంది. 7.2లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. 22.28 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరిగే అవకాశముంటుంది. పోలవరం-బనకచర్ల పూర్తయితే రాయలసీమ మొత్తం పచ్చని పైర్లతో కళకళలాడుతుంది" అని నిమ్మల రామానాయుడు అన్నారు.

## రేవంత్‌రెడ్డి మనసున్న ముఖ్యమంత్రి : భట్టి విక్రమార్క



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మంచి మనసున్న ముఖ్యమంత్రి అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కొనియాడారు. బుధవారం ఎస్సీ గురుకులాల్లో చదివిన విద్యార్థులకు అవార్డుల ప్రదానోత్సవంలో భట్టి విక్రమార్క పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద తమ ప్రభుత్వం చాలా ఖర్చు చేసిందని చెప్పారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ నిధులను గాలికి వదిలేసిందని, కానీ తాము అలా చేయడం లేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మనసున్న నాయకుడని, ప్రజల కోసం నిజంగా పని చేస్తున్నారని భట్టి పొగడ్తల వర్షం కురిపించారు. తాము మాటలు చెప్పి ఓట్లు వేయించుకోవాలని చూడటం లేదని, నిజంగా పనులు చేస్తున్నామని చెప్పారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల కోసం 104 స్కూళ్లను కొత్తగా ఏర్పాటు చేయబోతున్నామని పేర్కొన్నారు. వారి చదువు, అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అలాగే తాము అధికారంలోకి వచ్చిన వెంటనే గురుకుల, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు కాస్మొటిక్స్ చార్జీలను 200 శాతం పెంచామని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజలదేనని, దొరల పాలన కాదని భట్టి అన్నారు. ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం నిజాయితీగా పని చేస్తోందని, అందరికీ సమాన అవకాశాలు ఇస్తున్నామని వివరించారు.

# వారితో టాయిలెట్లు కడిగించడం కుల వివక్షే.. ఎమ్మెల్సీ కవిత

విద్యార్థులతో టాయిలెట్లు కడిగించడం కుల వివక్ష, శ్రమ దోపిడీ అవుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. బోర్డు తుడవడం.. టాయిలెట్ కడగడం.. ఇలాంటివి మీ పిల్లలు చదువుకునే చోట అందరూ వాడే టాయిలెట్లను విద్యార్థులు క్లీన్ చేయగలరా ? అని ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణిని కవిత ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా ఆమె మండిపడ్డారు. ఈ వివక్ష నుంచి తప్పించడానికే పిల్లలకు సాంఘీక సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేస్తే డిగ్నిటీ ఆఫ్ లేబర్ పేరుతో విద్యార్థుల చేత టాయిలెట్లు కడిగించడం సరికాదన్నారు. శ్రమను గౌరవించడం (డిగ్నిటి ఆఫ్ లేబర్ ) నేర్పడం, విద్యార్థులతో వెట్టిచాకిరి చేయించడం వేర్వేరు అని అన్నారు. గురుకుల పాఠశాలల్లో మొత్తంగా శానిటేషన్ వర్కర్స్‌ను తొలగించి ఆ పనులు పిల్లలతో రెగ్యులర్‌గా చేయించడం నేరమని మండిపడ్డారు.

కార్మికులను తొలగించిన కాంగ్రెస్..

గురుకుల పాఠశాలలో ఉన్న కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగించిందని కవిత అన్నారు. స్వీపింగ్, శానిటేషన్ కోసం ఒక్కో గురుకుల పాఠశాలకు ప్రతి నెలా బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 40,000 కేటాయిస్తే నలుగురు తాత్కాలిక ఉద్యోగులు పనిచేసేవారని, వీరు టాయిలెట్లు తరగతి గదులు శుభ్రం చేసేవారన్నారు. గత సంవత్సరం ఆగస్టు నుండి ఈ పద్ధతికి కాంగ్రెస్ ప్రభుత్వం స్వస్తి చెప్పిందన్నారు. పిల్లలే టాయిలెట్లు, గదులు మాత్రమే కాకుండా పాఠశాల, హాస్టల్ ఆవరణలోని బయటి పనులు అన్ని కూడా రెగ్యులర్ గా చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలోని 240 గురుకుల విద్యా సంస్థల్లో అసిస్టెంట్ కేర్ టేకర్ లను తొలగించి వారు చేసే పనులను పిల్లలతో చేయించడంపై మండిపడ్డారు.

ఎందుకు ఇలాంటి పనులు చేయరు అనడం దుర్మార్గం..

సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ లో చదివే పిల్లలు ఏమైనా పోష్ బ్యాక్ గ్రౌండ్ నుండి వచ్చారా ? వెళ్లి కూర్చోగానే టేబుల్ పైకి ఫుడ్ రాదు అనడం.. ఎందుకు ఇలాంటి పనులు చేయరు.. చేయాల్సిందే అని ఒక ఐఏఎస్ అనడం దుర్మార్గమని కవిత మండిపడ్డారు. ఈ వివక్షల నుండి తప్పించడానికే కదా ఈ పిల్లలకు సాంఘీక సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు చేయించి చదివించేదని, ఇది డిగ్నిటీ ఆఫ్ లేబర్ నేర్పడం కాదని, కుల వివక్ష, శ్రమ దోపిడీ మాత్రమే అని పేర్కొన్నారు. పోష్ బ్యాక్ గ్రౌండ్ పిల్లలు కాకపోయినా, అందరూ ప్రభుత్వం దృష్టిలో సమానమే అన్న సంకేతాలను పంపాల్సిన గురుకుల పాఠశాలలు వివక్ష కేంద్రాలుగా మారకూడదన్నారు. ఎస్సీ వర్గాల పిల్లలు ప్రధానంగా చదివే గురుకుల పాఠశాలలో ఈ నిర్ణయం మానవతావాదులు ముక్తకంఠంతో ఖండించవలసిందిగా కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వ్యతిరేక ఆలోచన విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను, తక్షణమే ఆ అధికారిని తప్పించాలని, నెలకు మెయింటెనెన్సు డబ్బులు పాఠశాలలకు ఇవ్వాలని, పిల్లలతో పనిచేయించటం ఆపివేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# కోవర్టులారా ఖబర్దార్.. చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు..

మహానాడులో సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీలో కొంత మంది ప్రత్యర్థులతో చేతులు కలిపి మన మధ్య కోవర్టులుగా ఉంటున్నారు అని ఆరోపించారు. వాళ్ళ ప్రోత్సాహంతో హత్యా రాజకీయాలు చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఇప్పుడు నేను ఎవరినీ నమ్మడం లేదు.. ఇలాంటి తప్పుడు పనులు చేసే ఏ కార్యకర్తను కూడా వదిలి పెట్టనని హెచ్చరించారు. 1995 నుంచి నేను జాతీయ అధ్యక్షుడుగా ఉన్నాను.. నా బలం నా బలగం నా కార్యకర్తలు మా నాయకులే.. నా జీవితంలో ఎప్పుడూ చూడని విధంగా కడప మహానాడు జరిగింది.. 43 ఏళ్లగా మహానాడు నిర్వహిస్తున్నాను.. ఎప్పుడూ లేని విధంగా ఈసారి మహానాడు అద్భుతంగా జరిగింది.. దీన్ని నా జీవితంలో మర్చిపోలేనని సీఎం చంద్రబాబు అన్నారు.

ఇక, కడపలో ఇంత ఏర్పాట్లు మారుపెన్నడూ చూడలేదని సీఎం చంద్రబాబు ప్రశంసించారు.. ప్రపంచంలో అగ్రస్థానంలో తెలుగుజాతి ఉంటుంది.. అది ఒక తెలుగుదేశానికి ఉందన్నారు. రేపు బహిరంగ సభ దిగ్విజయంగా జరుగుతుంది.. టీడీపీకి ఓ చరిత్ర ఉంది.. నక్సలిజాన్ని నాశనం చేశా.. ఫ్యాక్షనిజం, రౌడీయిజం లేకుండా చేశామన్నారు.. గత ఐదు సంవత్సరాల చూసాం ఆస్తులకు రక్షణ లేదు.. పోలీస్ శాఖను నిర్వీర్యం చేశారు.. లా అండ్ ఆర్డర్ అంటే తెలుగుదేశం పార్టీ.. తప్పు చేసిన వాడు ఈ రోజైనా రేపైనా శిక్షకు అర్హుడే.. చట్టాన్ని గౌరవించే వాళ్ళు నా కుటుంబ సభ్యులు.. తప్పు చేసిన వాడిపట్ల చండశాసనుడిగా ఉంటా.. ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ కాపాడే బాధ్యత నేను తీసుకున్నాను అని చంద్రబాబు పేర్కొన్నారు.

అయితే, దేశంలో అత్యంతగా కరువు సీమగా బాధపడే జిల్లా అనంతపురం జిల్లా.. తెలుగు గంగా, హంద్రీనీవా, నగిరి ,గాలేరు కేసీ కెనాల్ శ్రీకారం చుట్టాను అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా.. రాయలసీమ మైక్రో ఇరిగేషన్.. పోలవరాన్ని పూర్తి చేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది.. 45 సంవత్సరాల నుంచి నన్ను ఆశీర్వదించారు అని చంద్రబాబు వెల్లడించారు.

## మీకు నచ్చిన బుక్‌లో రాసుకోండి, రిటర్న్ గిఫ్ట్ ఇస్తాం.

టీడీపీ వాళ్లు ఇచ్చిన మేనిఫెస్టోలు, బాండ్లు, కరపత్రాలు ఇప్పటికీ ప్రతి ఇంట్లో ఉన్నాయి.. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తారని పేర్కొన్నారు.

ఏపీలో రెడ్ బుక్ రాజ్యాంగమే ..

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి పాలనలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు అవుతోందని, తప్పుడు కేసులు పెట్టడంతో పాటు దొంగ సాక్ష్యాలూ సృష్టిస్తున్నారని మండిపడ్డారు జగన్. వైఎస్సార్‌సీపీ నేతలపై కొనసాగుతున్న కక్ష్య సాధింపు రాజకీయాలను ప్రస్తావిస్తూనే కూటమి కనుసన్నల్లో పని చేస్తున్న అధికారులకు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం అమలవుతోందని, తప్పుడు కేసులు పెడుతున్నారన్నారు. తప్పుడు సాక్ష్యాలు సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. పల్నాడులో టీడీపీలో రెండు వర్గాల మధ్య ఆధిపత్య పోరులో హత్యలు జరిగాయని అంటూ, హత్యకు ఉపయోగించిన వాహనం ఎవ్వరిదో తెలుసు, చంపిన వాళ్లు ఎవ్వరో తెలుసు, టీడీపీలో గ్రూపుల తగాదాలే దీనికి కారణమని స్వయంగా ఎస్పీ చెప్పారు. ఇప్పుడు తమ పార్టీ ఇన్‌ఛార్జి పిన్నెల్లి మీద కేసులు పెట్టారన్నారు.

ఇల్లీగల్ మైనింగ్ లేదని అధికారులు రిపోర్టు ఇస్తే.. తప్పుడు కేసు, తప్పుడు సెక్షన్లు పెట్టి మాజీ మంత్రి కాకాణిని అరెస్టు చేశారన్నారు. టీడీపీ కార్యాలయంపై ఘటన విషయంలో ఇప్పుడు ఆర్కేమీద కేసు పెడుతున్నారని, ఈ మధ్యకాలంలో అనేక దారుణాలు కూడా వెలుగు చూస్తున్నాయి. చట్టం, రాజ్యాంగం ఉల్లంఘనకు గురవుతోందని అన్నారాయన.

రిటర్న్ గిఫ్ట్ తప్పదు

ఈసారి 2.0లో కార్యకర్తలకు ప్రాధాన్యత ఉంటుంది. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం మాత్రమే కాదు, కార్యకర్తలకూ ప్రాధాన్యత ఉంటుంది. కార్యకర్తల బాగోగులను చూసుకుంటాం. కార్యకర్తలకు జరిగిన ప్రతి కష్టం, ప్రతి అన్యాయాన్ని గమనిస్తున్నాం. అన్యాయం ఎవరు చేసినా.. మీకు ఇష్టం వచ్చిన పుస్తకంలో రాసుకోండి. మనం వచ్చిన తర్వాత కచ్చితంగా వడ్డీతో సహా రిటర్న్ గిఫ్ట్ లు ఇస్తాం. చేసినవాళ్లే కాదు, వీళ్లతో కుట్రలు పన్నుతూ చేయించిన వారిని కూడా సప్త సముద్రాల అవతల ఉన్నా, రిటైర్డ్ అయినా సరే చట్టం ముందు నిలబెడతాం. అన్యాయాలు చేయడానికి వీరికి యూనిఫాం ఇవ్వలేదు. న్యాయంగా, ధర్మంగా విధులు చేయడానికి వీరికి యూనిఫాం ఇచ్చింది అని జగన్ అన్నారు.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న చంద్రబాబు..

రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలని, అయితే చంద్రబాబు రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని ఫైర్ అయ్యారు జగన్.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికైన ప్రజాప్రతినిధులను ప్రలోభ పెట్టి, బెదిరించి, భయపెట్టి చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. చంద్రబాబుది దౌర్భాగ్యపు పాలన అని విమర్శించారు. కోవిడ్ లాంటి మహమ్మారి వచ్చి ఆదాయాలు తగ్గి, ఖర్చులు పెరిగి, తీవ్ర సంక్షోభం ఉన్నా.. ఏరోజు కూడా వాటిని సాకులుగా చూపించలేదని పేర్కొన్నారు. ప్రజలకు చేయాల్సిన మేలు చేయకుండా పక్కన పెట్టలేదన్నారు. ఎన్నికల వేళ ఇచ్చిన ప్రతి హామీని కూడా నెరవేర్చామని అంటూ దాని ప్రతిఫలమే స్థానిక సంస్థల ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశామని స్పష్టం చేశారు జగన్.

# పంట నష్ట పరిహారం రూ.51కోట్లు

మొదటి పేజీ తరువాయి

దాదాపు 29 జిల్లాల్లో 41,361 మంది రైతులకు సంబంధించి 5,528 ఎకరాలలో పంట నష్టం సంభవించిందని అధికారులు అంచనా వేశారు. దీనికి సంబంధించిన రూ.51.528 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం మంజూరు చేసింది. ఈ నిధులను సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకొని త్వరలోనే నష్టపోయిన రైతుల అకౌంట్లలో జమ చేయడానికి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆదేశాలు జారీ చేశారు.

రాష్ట్ర వ్యాప్తంగా వరి 36,424 ఏకరాలు, మొక్కజొన్న 3,266 ఎకరాలు, జొన్న 470 ఎకరాలు, ఉద్యాన పంటలు 6,589 ఎకరాలు, ప్రత్తి 4753 ఎకరాలలు మరియు ఇతర పంటలు 477 ఎకరాలలో (ప్రాణహిత వరదల మూలంగా సంభందించిన నష్టం) పంట నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వేశారు. అయితే మే నెలలో జరిగిన పంటనష్టానికి సంభందించి నివేదిక కూడా సిద్దంచేసి ఈ వారమే పంపగా, వాటికి సంబంధించిన నిధులు మంజూరు కావల్సి ఉన్నదని మంత్రి తెలియజేశారు.

# అంతా మీ ఇష్టమా?.. తెలంగాణ బీజేపీ నేతలకు కిషన్ రెడ్డి క్లాస్

మొదటి పేజీ తరువాయి

పార్టీ వేదికపై వ్యక్తిగత అజెండాతో మాట్లాడొద్దు అని సూచించారు. పార్టీ అజెండానే.. నేతలు, లీడర్ల అజెండా అయ్యి ఉండాలని తెలిపారు. అలా కాకుండా.. ఎవరికి వారు.. ఆఫీస్‌కు వచ్చి ప్రెస్‌మీట్‌లు పెట్టి.. వ్యక్తిగత దూషణలు చేయకూడదు. ఇకపై పార్టీ కార్యాలయాన్ని వ్యక్తిగత అవసరాలకు వాడుకున్న వారిపై చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని అన్నారు. ఇది తనతో పాటు అందరికీ వర్తిస్తుందని చెప్పారు. బీజేపీ అంటే.. బాధ్యతగల పార్టీ అని.. సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం జరిగే వరకూ పోరాటం చేసేలా నాయకుల తీరు ఉండాలని అన్నారు

## ఒక్క ఇటుక పెట్టకముందే రూ.200 కోట్లా?.. సర్కార్‌పై హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ పై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. శంకుస్థాపన చేసింది లేదు, తట్టెడు మట్టి ఎత్తింది లేదు, నిర్మాణ వ్యయాన్ని మాత్రం కోట్లకు కోట్లు పెంచడం కాంగ్రెస్ పార్టీకే చెల్లింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పేరిట వేల కోట్లు దండుకునేందుకు కాంగ్రెస్ ఆడుతున్న మరో నాటకం ఇది' అని హరీష్ రావు విమర్శించారు.

ఆదిలాబాద్‌లో 24.07.2024 రోజున డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడిన మాటలను హరీష్ రావు గుర్తుచేశారు. 'రూ. 80-100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తామని భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆ తర్వాత 11.10.2024 రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 125 కోట్ల వ్యయంతో రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వివిధ జిల్లాల్లో ఏర్పాటు చేసే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ 2025 మే రెండో వారంలో రూ. 135- 150 కోట్లతో టెండర్లు సైతం ఖరారు చేశారు. మే 27, 2025 నాడు, 20 స్కూల్స్ నిర్మాణానికి సంబంధించి రూ. 4,000 కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ జీవో నెంబర్ 96 విడుదల చేశారు. అంటే ఒక్కో స్కూల్ అంచనాలను ఏ పని మొదలు కాకుండానే దాదాపు మూడు రెట్లు, అంటే రూ. 200 కోట్లకు పెంచారు. జలయజ్ఞం నుంచి రెసిడెన్షియల్ స్కూళ్ల వరకు అంచనాలను పెంచడం, కమీషన్లు దంచడం. ఇదే కదా కాంగ్రెస్ మార్కు ప్రజా పాలన?' అని హరీష్ రావు నెట్టింట సర్కార్‌పై ఘాటు ట్వీట్ పెట్టారు.

# ఎన్డీఎస్ఏ నివేదిక కాదు.. అది ఎన్డీయే నివేదిక!



మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ గారు దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు.

'మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఏఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీవల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టుకుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్ గారికి పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారు' అని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు.

'ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్-బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

# నకిలీ విత్తనాలపై కఠిన చర్యలు

**పెద్దమందడి మండల కేంద్రంలో ఆకస్మిక దాడులు! ఎస్ ఐ శివకుమార్**



వనపర్తి ,28 మే, (క్రాంతి న్యూస్ ): నకిలీ విత్తనాల అమ్మకాలను నివారించడానికి పెద్దమందడి లోని మణిగిల అధికారులు విత్తన దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.వ్యవసాయ అధికారులు మరియు పోలీసులు స్టాక్ రిజిస్టర్లు,బిల్ పుస్తకాలు మరియు విత్తన బ్యాచ్ నంబర్లను పరిశీలించారు.వ్యాపారులు ధృవీకరించబడిన నాణ్యమైన విత్తనాలను మాత్రమే అమ్మాలని లేదా కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో ఏవో సైదులు యాదవ్, ట్రైనింగ్ ఎస్సై దివ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కల్వలపల్లిలో పంట మార్పుపై రైతులకు అవగాహన



మునుగోడు,28 మే ( క్రాంతి న్యూస్ ):మునుగోడు మండలం కల్వలపల్లి గ్రామంలో పంట మార్పిడి విధానంపై వ్యవసాయ విస్తరణ అధికారి మాదగోని నర్సింహ్మా గౌడ్ రైతులకు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట మార్పిడి చేసినట్లయితే భూమి సారవంతం అవుతుందని, పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. రైతులు పత్తి విత్తనాలు కొనేముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి రైతు విత్తనాలు కొనేటప్పుడు బిల్లులు కచ్చితంగా తీసుకోవాలని, బిల్లులపై ముద్రించిన వివరాలు విత్తన ప్యాకెట్ పైన ముద్రించి వచ్చినవా లేదా చూసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు.

మంచి వర్షాలు పడిన తర్వాత భూమిలో పదును ఉన్నప్పుడు మాత్రమే విత్తనాలు వేసుకోవాలని, తొందరపడి విత్తనాలు విత్తుకోకూడదన్నారు. భూమి ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ కు రైతు ఆధార్ కార్డు నంబర్‌తో ఆధార్‌కు లింక్ ఉన్న ఫోన్ నంబర్‌ను ఏఈఓ వద్దకు తీసుకువచ్చి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ సతీమణి ప్రసవం..



భద్రాద్రి కొత్తగూడెం,28 మే ( క్రాంతి న్యూస్ ):ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్స, ప్రసవం అంటే చాలా మంది భయపడిపోతుంటారు. ప్రభుత్వ వైద్యంపై ఇప్పటికీ కొందరిలో చిన్న చూపు కూడా ఉంది. అక్కడ వైద్య సౌకర్యాలు సరిగా ఉండవని, డాక్టర్లు సరిగా పట్టించుకోరని జనాలు అంటుంటారు. అయితే కొందరు ఉన్నతాధికారులు ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజల్లో నమ్మకం కలిగించేందుకు కృషి చేస్తుంటారు. తాజాగా ఓ జిల్లా కలెక్టర్ తన భార్య ప్రసవంను ప్రభుత్వ ఆసుపత్రిలో చేపించి.. జనాల్లో నమ్మకం పెంచే ప్రయత్నం చేశారు.

పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ జీతేష్ వి పాటిల్ బుధవారం ప్రసవించారు. కలెక్టర్ సతీమణి పండంటి మగ బిడ్డకి జన్మనిచ్చారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్లు చెప్పారు. కలెక్టర్ సతీమణి గత కొన్ని నెలలుగా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేయించుకున్నారు. కలెక్టర్ సతీమణి తొలి కాన్పులో కూడా మగ బిడ్డకు జన్మనిచ్చారు. కలెక్టర్ స్థాయిలో ఉండి కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో సతీమణికి ప్రసవం చేయించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ చాలా మందికి ఆదర్శం అంటూ ప్రశంసలు కురిపిస్తున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తాం : కాలె యాదయ్య



షాబాద్,28 మే ( క్రాంతి న్యూస్ ):అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బుధవారం షాబాద్ మండల పరిధిలోని అంతారం, షాబాద్, సంకెపల్లిగూడ, నాగరకుంట, హైతాబాద్ గ్రామాల్లో నూతనంగా నిర్మించబోయే ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇంటి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇళ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు తెలిపారు. 66 గజాల స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడతలుగా రూ. 5లక్షలు ఇవ్వనున్నట్లు చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## టీ కాంగ్రెస్ నేతలతో మీనాక్షి నటరాజన్ భేటీ



హైదర్ గూడ,28 మే ( క్రాంతి న్యూస్ ):తెలంగాణ కాంగ్రెస్ లో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు ఆసక్తిని రేపుతున్నాయి. మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గకూర్పు అంశంపై అధిష్టానంతో రాష్ట్ర అగ్రనేతల సంప్రదింపులు ఉత్కంఠగా మారాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ నేతలతో ఏఐసీసీ వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ సమావేశం అయ్యారు. బుధవారం హైదర్ గూడలోని క్యాంపు కార్యాలయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలతో ఆమె సమీక్ష నిర్వహిస్తున్నారు. బుధవారం ఆదిలాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్, మల్కాజిగిరి లోక్ సభ స్థానాల నేతలతో ఆమె భేటీ కాబోతున్నారు. తొలుత ఆదిలాబాద్ లోక్ సభ సెగ్మెంట్ నేతలతో సమీక్ష నిర్వహించారు. ఇలా రాష్ట్రంలో 119 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, పోటీ చేసిన అభ్యర్థులతోనూ ఆమె విడివిడిగా భేటీ అయి ప్రభుత్వం, పార్టీకి సంబంధించి నేతల వద్ద ఫీడ్ బ్యాక్ తీసుకోనున్నట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణ విషయంలో మాదిగ సమాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు రహస్య సమావేశం కావడం వారిలో కొంత మంది మీనాక్షి నటరాజన్ తో ఫోన్ లో మాట్లాడటం సెన్సేషన్ గా మారింది. ఈ క్రమంలో మాదిగ ఎమ్మెల్యేలు తనను కలవాలని ఆమె బుధవారం సమయం ఇచ్చింది. దీంతో వారంతా బుధవారం మీనాక్షిని కలవబోతున్న నేపథ్యంలో ఏం జరగబోతోందనేది పార్టీలో ఆసక్తిని రేపుతున్నది.

## ఎన్టీఆర్ ఘాట్ వద్ద ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ నివాళి!



హైదరాబాద్ ,28 మే ( క్రాంతి న్యూస్ ):బుధవారం నట సార్వభౌముడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 102వ జయంతి. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ఘాట్ వద్ద నందమూరి హీరోలు జూనియర్ ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ నివాళులు అర్పించారు. ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్ ఒకే కారులో వచ్చి తాత సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.నందమూరి మిగతా కుటుంబ సభ్యులు కూడా ఎన్టీఆర్ ఘాట్ వద్దకు వచ్చి నివాళులర్పించనున్నారు. ఎన్టీఆర్ ఘాట్ వద్దకు భారీగా టీడీపీ కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. దీంతో ఎన్టీఆర్ ఘాట్ వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రతి ఏడాది మే 28న ఎన్టీఆర్ జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించాలని పేర్కొంటూ జీవో జారీ చేసింది.

## తెలంగాణ ప్రజలకు అలర్ట్.. 3 రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు



హైదరాబాద్ ,28 మే ( క్రాంతి న్యూస్ ): దేశ ప్రజలకు షాక్ ఇచ్చేలా వర్షాకాలం ఊహించని విధంగా ముందుగానే వచ్చేసింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇప్పటికే నైరుతి రుతుపవనాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నేటి నుంచి రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈదురు గాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా అన్ని జిల్లాల్లో సాధారణం నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. నేడు ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు ఆ జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

KR TV క్రాంతి
ఆంధ్రప్రదేశ్
epaper.krtvnews.com

# త్రికరణ శుద్ధితో కార్యాచరణ చేసిన వ్యక్తి ఎన్టీఆర్




అమరావతి,28 మే ( క్రాంతి న్యూస్ ):దివంగత స్వర్గీయ నందమూరి తారక రామారావు 102వ జయంతి సందర్భంగా తెలుగు రాష్ట్రాలలో టీడీపీ నేతలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పిస్తున్నారు . ఈ సందర్భంగా జనసేన అధినేత ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ చరిత్ర అజరామరం అని అన్నారు. త్రికరణ శుద్ధితో చేసే ఏ కార్యమైనా సత్ఫలాన్ని ఇస్తుందని తాను విశ్వసిస్తానని.. అటువంటి త్రికరణ శుద్ధితో కార్యాచరణ చేసిన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అన్నారు. మనసు, మాట, కర్మ (పని) మూడు అంశాలు సమన్వయం చేసుకొంటూ పని చేయడం ఆయనలో తాను గమనించానని, అందుకే వేషం వేసినా, రాజకీయం ఆచరించినా, ప్రజాసేవ చేసినా ఎన్టీఆర్ సత్ఫలితాలను సాధించారని కొనియాడారు. నటుడిగా, రాజకీయ నేతగా, పరిపాలనాదక్షునిగా.. చరిత్ర పుటలు నుంచి చెరిపివేయలేని చరిత్ర ఆయనదని.. ఈరోజు ఆ మహామనిషి, కళా ఋషి జయంతి సందర్భంగా ఆయనకు పుష్పాంజలి అర్పిస్తున్నానని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు

మహానాడు అన్న పదం విన్నా, చదివినా..

కాగా 'మహానాడు అన్న పదం విన్నా, చదివినా వెంటనే గుర్తుకు వచ్చేది తెలుగుదేశం పార్టీయేనని.. అంతలా తెలుగువారి గుండెల్లో స్థిరపడిపోయింది' అని జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. మహానాడు సందర్భంగా ఆయన సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. 'కడపలో అంగరంగ వైభవంగా మహానాడు చారిత్రక రాజకీయ పండుగ ప్రారంభమైన శుభవేళ నా పక్షాన, జనసేన పక్షాన టీడీపీ జాతీయ అధ్యక్షుడు, సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేష్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు నాయకత్వంలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పార్టీ అధ్యక్షులుగా సేవలు అందిస్తున్న పల్లా శ్రీనివాస్, బక్కని నరసింహులుకు శుభాభినందనలు. ఈ మూడు రోజుల వేడుకలో చర్చించనున్న ఆరు అంశాలు ప్రశంసనీయంగా ఉన్నాయి. కార్యకర్తే అధినేత, యువగళం, స్త్రీ శక్తి, సామాజిక న్యాయం, పేదల ప్రగతి, అన్నదాతకు అండ వంటి అంశాలపై చర్చించి తగిన విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని నిర్ణయించడం అభినందనీయం. ఈ వేడుక విజయవంతంగా జరగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా' అని పవన్ కళ్యాణ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

# బలపడిన అల్పపీడనం.. 24 గంటల్లో వాయుగుండం

ఏపీ ,28 మే ( క్రాంతి న్యూస్ ):వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తీవ్ర అల్పపీడనంగా బలపడినట్లు వాతావరణశాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో ఇది వాయుగుండంగా బలపడుతుందని అంచనా వేసింది. ఓ పక్క నైరుతి రుతుపవనాలు, మరోవైపు తీవ్ర అల్పపీడనం ప్రభావంతో కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఉత్తర కోస్తాలోని పలు జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉన్నట్లు చెప్పింది.




దీనిప్రభావంతో నేడు, రేపు శ్రీకాకుళం, విజయనగరం, వైజాగ్, అరకు, పార్వతీపురం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, విజయవాడ, ఈస్ట్ అండ్ వెస్ట్ గోదావరి జిల్లాల్లో వర్షాల ప్రభావం ఎక్కువగా ఉంటుందని అంచనా వేశారు. అకాల వర్షాల కారణంగా ఇప్పటికే రైతన్నలు నష్టపోయారు. ధాన్యం కొనుగోళు కేంద్రాలకు చేరినా.. కొనుగోళ్లు త్వరితగతిన జరగకపోవడంతో తీవ్రనష్టం జరిగిందని వాపోతున్నారు. మిగతా పంటలు సైతం అకాల వర్షాలకు దెబ్బతిన్నాయి. తెలంగాణలోనూ నైరుతి వేగంగా విస్తరించడంతో రాష్ట్రవ్యాప్తంగా జోరుగా వర్షాలు కురుస్తున్నాయి.

## రాజ్యసభ సభ్యుడిగా వెంకట సత్యనారాయణ ప్రమాణం.. హాజరైన పలువురు ప్రముఖులు




ఏపీ ,28 మే ( క్రాంతి న్యూస్ ): ఏపీ నుంచి బీజేపీ తరపున రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన భీమవరంకు చెందిన పాకా వెంకట సత్యనారాయణ ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. సరిగ్గా మధ్యాహ్నం 2 గంటలకు ఆయనతో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ప్రయాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్, ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కాగా, పశ్చిమ గోదావరి జిల్లా భీమవరానికి ప్రాంతానికి చెందిన వెంకట సత్యనారాయణ ఏళ్లుగా ఆర్ఎస్ఎస్ లో క్రియాశీలకంగా పని చేస్తున్నారు. 1996 పార్లమెంటు ఎన్నికల్లో నరసాపురం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఓ వైపు న్యాయవాద వృత్తిలో కొనసాగుతూనే 2018-2019 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ప్రస్తుతం పాకా వెంటక సత్యనారాయణ బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా కొనసాగుతున్నారు.

# సెల్ టవర్ ఎక్కిన టీడీపీ మహిళా నేత..

కడప,28 మే ( క్రాంతి న్యూస్ ):కడపలో పసుపు పండగ టీడీపీ మహానాడు.. ఘనంగా జరుగుతుంది. రెండు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున మహానాడుకు హాజరయ్యారు. మహానాడులో నేడు (బుధవారం) రెండో రోజు కూడా ఘనంగా జరుగుతుంది. నేడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఆయనకు నివాళి అర్పించారు. మహానాడు ప్రాంగణంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయగా.. లోకేష్ సహా పలువురు నేతలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఇదిలా ఉండగా ఓవైపు మహానాడు కార్యక్రమం జరుగుతుండగా.. మరోవైపు కడప టీడీపీలో కలకలం రేగింది. జిల్లాకు చెందిన టీడీపీ మహిళా నేత ఒకరు.. పార్టీలో తమకు అన్యాయం జరుగుతుందంటూ సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. కడప ఎమ్మెల్యే తమను పట్టించుకోవడం లేదని.. మహానాడుకు కనీసం తమకు ఆహ్వానం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వివరాలు..



ఓపక్క కడపలో టీడీపీ మహానాడు జరుగుతుండగా.. మరో వైపు ఊహించని సంఘటన చోటు చేసుకుంది. కడప టీడీపీ మాజీ అధ్యక్షురాలు చిప్పగిరి మీనాక్షి సెల్ టవర్ ఎక్కి నిరసన తెలిపారు. ఎమ్మెల్యే మాధవిరెడ్డి పార్టీలో తనకు సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని తెలిపారు. తమకు ఎలాంటి పదువులు రానివ్వకుండా అడ్డకోవడమే కాక.. దళిత వర్గాలను పార్టీకి దూరం చేసే కుట్ర చేస్తున్నారంటూ మీనాక్షి.. ఎమ్మెల్యేపై ఆరోపణలు చేశారు.

ఇక టీడీపీ మహిళ నేతా సెల్ టవర్ ఎక్కిందనే విషయం తెలిసి పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని.. ఆమెను కిందకు దించే ప్రయత్నాలు చేశారు. ఈ సందర్భంగా మీనాక్షి రాసిన లేఖ వైరల్‌గా మారింది. మీనాక్షి ఈ లేఖలో తన బాధను చెప్పుకొచ్చారు. పార్టీ అధికారంలో ఉన్నా.. లేకపోయినా.. సరే తాను మాత్రం టీడీపీ, చంద్రబాబు, లోకేష్‌ల మీద అభిమానంతో పని చేశానని చెప్పుకొచ్చారు. అయితే ప్రస్తుత కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి.. కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మహానాడుకి తమకు ఆహ్వానం అందలేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు.

పార్టీని నమ్ముకున్న వారిని పక్కన పెట్టి.. పార్టీని అమ్ముకుంటున్నవారికి మాధవి రెడ్డి అండదండలు పుష్కలంగా అందుతున్నాయన్నారు. పార్టీ పెద్దలను కలిసి తమ గోడు వెళ్లబోసుకుందామన్నా.. ఆమె కోటరీ వారి ప్రయత్నాలను అడ్డుకుంటుందని తెలిపారు. ఇదే పరిస్థితి కొనసాగితే.. భవిష్యత్తులో పార్టీ ఉనికికి ప్రమాదం వాటిల్లే పరిస్థితి ఉందన్నారు. పార్టీ కోసం కష్టపడేవారిని గుర్తించాల్సిందిగా కోరుతున్నాను అంటూ మీనాక్షి లేఖలో రాసుకొచ్చింది. ఓ వైపు మహానాడు వైభవంగా జరుగుతుండగా.. మరోవైపు పార్టీ నేతల మధ్య కుమ్ములాటలు బయటపడటం స్థానికంగా కలకలం రేపుతుంది. దీనిపై అధిష్టానం ఎలా స్పందిస్తుందో చూడాలి అంటున్నారు.

## మూడు రోజుల పోలీసు కస్టడీకి నందిగం సురేశ్



తుళ్లూరు,28 మే ( క్రాంతి న్యూస్ ): వైకాపా నేత, మాజీ ఎంపీ నందిగం సురేశ్‌ను మూడు రోజుల పోలీసు కస్టడీకి తీసుకున్నారు. గుంటూరు జిల్లా జైలు నుంచి తుళ్లూరు పోలీసు స్టేషన్‌కు ఆయనను తరలించారు. మూడు రోజులపాటు సురేశ్‌ను తుళ్లూరు పోలీసులు ప్రశ్నించనున్నారు. ఇస్కపల్లి రాజుపై దాడి కేసులో నందిగం సురేశ్ రిమాండ్ ఖైదీగా ఉన్నారు.

## ఒత్తిడిని అధిగమించాలంటే యోగా తప్పనిసరి: సీఎం చంద్రబాబు



కడప,28 మే ( క్రాంతి న్యూస్ ): అభివృద్ధి చెందిన దేశాల్లోనూ యోగా వారి జీవితాల్లో భాగమైందని తెదేపా అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఎంతోమంది మన దేశానికి వచ్చి యోగా నేర్చుకుని తమ దేశాల్లో అమలు చేస్తున్నారని చెప్పారు. కడపలో రెండో రోజు మహానాడు లో సీఎం మాట్లాడారు.

"ఒత్తిడిని అధిగమించాలంటే యోగా తప్పనిసరి. మే 21 నుంచి జూన్ 21 వరకు యోగా నెలగా నిర్వహిస్తున్నాం. విశాఖపట్నంలోని ఆర్కే బీచ్ నుంచి భీమునిపట్నం వరకు 25కి.మీ పరిధిలో 5 లక్షల మందితో యోగా చేయబోతున్నాం. ఒకే ప్రాంతంలో 5లక్షల మందితో ఇలా చేయడం గిన్నిస్ రికార్డు కాబోతోంది. ఆరోజు రాష్ట్రం మొత్తం 2 కోట్ల మంది యోగా చేసేలా లక్ష్యంగా పెట్టుకున్నాం. కనీసం 20 లక్షల మంది యోగా సర్టిఫికేషన్లు తీసుకోవాలి. ఏకాగ్రత పెంచుకునేందుకు అందరూ చేయాలి. యోగాపై మంచి పాట రాస్తే బహుమతి ఇస్తాం" అని చంద్రబాబు పేర్కొన్నారు.

## పది నుంచి విశాఖలో డబుల్ డెక్కర్ బస్సులు

విశాఖపట్నం,28 మే ( క్రాంతి న్యూస్ ):నగర రహదారులపై డబుల్ డెక్కర్ బస్సులు పరుగులు పెట్టనున్నాయి. స్టీల్‌ప్లాంట్ సీఎస్సార్ నిధులతో ఓ బస్సును సమకూరుస్తుండగా, మరో రెండు బస్సుల్ని జీవీఎంసీ కొనుగోలు చేయనుంది. బస్సుల కొనుగోలుకు సంబంధించి ఆర్ఎఫ్‌పీ (రిక్వెస్ట్ ఫర్ ప్రపోజల్) టెండర్లను జీవీఎంసీ ఆహ్వానించింది. ఆయా బస్సుల్ని నగరంలోని సింహాచలం, కైలాసగిరి, తొట్లకొండ తదితర ప్రాంతాల్లో నడిపేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. వచ్చే నెల 10వ తేదీ నాటికి ఒక్క బస్సునైనా అందుబాటులోకి తీసుకొచ్చి, సీఎంచంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించాలని ఇంఛార్జి కమిషనర్ హరేంధిరప్రసాద్ అధికారులను ఆదేశించారు.



# ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు.. ఇంతకంటే సాక్ష్యం ఏంకావాలి..

సింగపూర్,28 మే ( క్రాంతి న్యూస్ ):పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఎండగట్టారు. ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయని చెప్పారు. జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతమమని చెప్పారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా అధికారంలో ఉన్న ప్రభుత్వంతో తమకు విభేదాలు ఉండొచ్చని, కానీ నా దేశం, నా దేశ భద్రత విషయానికి వచ్చేటప్పటికి శక్తివంచన లేకుండా పోరాడతామని అన్నారు. దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, అలాంటి సందర్భాల్లో రాజకీయ ప్రయోజనాలను పట్టించుకోమని తెలిపారు.




పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయని, ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ మిలటరీ ఉన్నతాధికారులు పాల్గొనడమే ఇందుకు బలమైన నిదర్శనమని అన్నారు. పబ్లిక్ డొమైన్‌లో అందరూ వీటిని చూశారని, ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. జాతీయ భద్రతకు సంబంధించిన కీలక మెసేజ్‌లను విస్తృత వ్యాప్తిలోకి తీసుకువస్తూ సోషల్ మీడియా సత్తా చాటుకుంటోదన్నారు. సంప్రదాయ దౌత్యం కంటే వేగంగా సోషల్ మీడియా దూసుకెళ్తోందని ప్రశంసించారు.

ఇండియన్ హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ, ఇండియా-సింగపూర్ మధ్య 60 ఏళ్ళుగా బలమైన సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. పరస్పరం మరింత సహకరించేదుకు డిజిటల్ స్పేస్, స్కిల్లింగ్, హెత్, మారటైమ్, ఎయిర్ కనెక్టివిటీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆరు కీలక రంగాలను గుర్తించామని చెప్పారు. జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా సారథ్యంలో సింగపూర్‌లో పర్యటిస్తున్న ఎంపీ ప్రతినిధుల బృందంలో అపరాజిత సారంగి (బీజేపీ), టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ, బ్రిజ్ లాలా (బీజేపీ), జాన్ బ్రిట్రాస్ (సీపీఎం), ప్రదాన్ బారుహ్ (బీజేపీ), హేమాంగ్ జోషి (బీజేపీ), సల్మాన్ ఖుర్షీద్, మోహన్ కుమార్ ఉన్నారు.

# పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్!



క్రాంతి న్యూస్ : పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో మే 29న మాక్‌డ్రిల్ నిర్వహించేందుకు భారత ప్రభుత్వం సిద్ధమైనట్లు తెలుస్తోంది. గుజరాత్, పంజాబ్, రాజస్థాన్, జమ్మూ కశ్మీర్‌లోని ఆయా జిల్లాల్లో అత్యవసర పరిస్థితుల్లో వ్యవహరించాల్సిన తీరుపై స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని సరిహద్దు రాష్ట్రాలకు కేంద్రం సూచించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పౌర సన్నద్ధతపై ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మే 7న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించారు. అదేరోజు 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన భారత సైన్యం.. పాకిస్థాన్, పీవోకేలపై దాడులు చేసింది. అక్కడి ఉగ్రవాద, సైనిక స్థావరాలను ధ్వంసం చేసింది.

# నర్సింహబస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా: కాలేరు వెంకటేశ్



అంబర్‌పేట,28 మే ( క్రాంతి న్యూస్ ): హైదరాబాద్‌లోని నల్లకుంట డివిజన్ నర్సింహ బస్తీని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. డివిజన్ కార్పొరేటర్ వై.అమృతతో కలిసి నర్సింహ బస్తీలో రూ.5లక్షలతో మంచి నీటి పైప్‌లైన్ ఏర్పాటు, రూ.35లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ బస్తీలోని అన్ని గల్లీల్లో తిరుగుతూ అక్కడి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నర్సింహబస్తీలో ఉన్న సమస్యలను అన్నింటిని తాను తెలుసుకున్నానని చెప్పారు. మొదటి నుంచి బస్తీ అభివృద్ధికి తాను కృషి చేస్తున్నానని తెలిపారు. ఈ బస్తీలో ఇప్పటికే డ్రైనేజీ, మంచినీటి పైప్‌లైన్ పనులు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు సీసీ రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రతి బస్తీలో కూడా అభివృద్ధి పనులు చేస్తున్నామని వెల్లడించారు.

# ఆ ఎయిర్‌పోర్టులో చివరి విమానాన్ని కూడా ధ్వంసం చేశాం: ఇజ్రాయెల్



ఇంటర్నెట్‌డెస్క్,28 మే ( క్రాంతి న్యూస్ ):యెమెన్‌లోని హూతీల రెబల్స్ ఆధీనంలోని సనా ఎయిర్ పోర్టుపై ఇజ్రాయెల్ ఫైటర్ జెట్లు విరుచుకుపడ్డాయి. అక్కడ ఉన్న విమానాలను ధ్వంసం చేసినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కట్జ్ ప్రకటించారు. మంగళవారం హూతీ రెబల్స్ ఇజ్రాయెల్‌లోని లక్ష్యాలపై రెండు క్షిపణులతో దాడులు చేశారు. దీంతో టెల్ అవీవ్ ప్రతీకార దాడులు చేపట్టింది.

"మా ఎయిర్ ఫోర్స్ జెట్లు సనా ఎయిర్ పోర్టులోని హూతీ ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు చేశాయి. వారికి ఉన్న చివరి విమానాన్ని కూడా ధ్వంసం చేశాయి. ఇది వారికి స్పష్టమైన సందేశంతోపాటు.. మా పాలసీ ఏమాత్రం మారలేదన్న విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఇజ్రాయెల్‌పై ఎవరైతే దాడులు చేస్తారో వారు భారీ మూల్యం చెల్లించాల్సిందే" అని పేర్కొన్నారు. మరోవైపు హూతీ రెబల్స్ ఆధ్వర్యంలో మీడియా సంస్థలు కూడా సనా విమానాశ్రయంపై దాడులను ధ్రువీకరించాయి. ఈ ఏడాది మే నెలలో హూతీ రెబల్స్ ప్రయోగించిన క్షిపణులు బెన్ గురియన్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో పడ్డాయి. దీంతో నాడు కొన్ని విమాన సర్వీసులు రద్దయ్యాయి. యెమెన్‌లోని హూతీ రెబల్స్ పాలస్తీనాలోని హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేపట్టిన విషయం తెలిసిందే. దీనికి తోడు ఈ బృందం ఎర్ర సముద్రంలో నౌకలను లక్ష్యంగా చేసుకోవడంతో.. అమెరికా సంకీర్ణ దళాలు కూడా యెమెన్‌ను లక్ష్యంగా చేసుకొన్నాయి. గత నెల చివర్లో ఆఫ్రికా నుంచి వచ్చిన అక్రమ వలసదారులతో నిండిన యెమెన్ కారాగారంపై అమెరికా జరిపిన దాడిలో 68 మంది మరణించారని, మరో 47 మంది గాయపడ్డారని హూతీ తిరుగుబాటుదారులు వెల్లడించారు. హూతీ తిరుగుబాటుదారుల ప్రాబల్యమున్న సాదా గవర్నరేటులో ఈ దాడి జరిగింది. ఈ కారాగారంలో బందీలంతా ఇథియోపియా తదితర ఆఫ్రికా దేశాల నుంచి సౌదీ అరేబియాకు అక్రమంగా వలసవెళ్తూ పట్టుబడిన వారు.

# వరంగల్ అర్బన్

## భాజపా రాష్ట్ర సంస్థాగత ఇన్‌ఛార్జికి సన్మానం



కాశీబుగ్గ,28 మే ( క్రాంతి న్యూస్ ): భారతీయ జనతా పార్టీ(భాజపా) సంస్థాగత పర్యటనలో భాగంగా పార్టీ తెలంగాణ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో వరంగల్‌లోని క్యాంపు కార్యాలయానికి బుధవారం వెళ్లారు. భాజపా రాష్ట్ర కమిటీ సభ్యుడు, వరంగల్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ఇతర నేతలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. శాలువాతో చంద్రశేఖర్‌ని ప్రదీప్ రావు సత్కరించారు. పార్టీ నాయకులు పుష్పగుచ్చాలిచ్చి అభినందించారు.

# డీఎంకే మద్దతుతో రాజ్యసభకు కమల్‌హాసన్..



తమిళనాడు ,28 మే ( క్రాంతి న్యూస్ ):తమిళనాడు అధికార డిఎంకెతో ఎన్నికల ఒప్పందం తర్వాత మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధినేత, నటుడు కమల్ హాసన్ రాజ్యసభలోకి అడుగుపెట్టనున్నారు. తమిళనాడులో ఆరు, అస్సాంలో రెండు స్థానాలకు ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న ఎన్నికలు జరుగనున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందు తన మక్కల్ నీది మయ్యం పార్టీ డిఎంకె నేతృత్వంలోని కూటమితో ఒప్పందం కుదుర్చుకుంది. దీనిలో భాగంగా కమల్ హాసన్‌కు ఒక లోక్‌సభ స్థానానికి పోటీ చేసే అవకాశం లేదా ఎన్నికల తర్వాత రాజ్యసభ సభ్యత్వాన్ని అంగీకరించే విధంగా ఒప్పందం కుదిరింది.70 ఏళ్ల ఆయన లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయకుండా వైదొలిగారు. అయినప్పటికీ ఆయన పార్టీ తమిళనాడులో డిఎంకె-కాంగ్రెస్ కూటమికి పూర్తి మద్దతు ఇచ్చింది. ద్రవిడ పార్టీలైన డిఎంకె, ఎఐఎడిఎంకెలకు ప్రత్యామ్నాయంగా కమల్ హాసన్ 2018 లో ఎంఎన్ఎంను స్థాపించారు. ఈ ఏడాది ప్రారంభంలో చెన్నైలో జరిగిన పార్టీ 8వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ప్రసంగిస్తూ పార్లమెంటు అరంగేట్రం గురించి సూచనప్రాయంగా చెప్పారు.

తమిళనాడుకు చెందిన ఆరుగురు ఎంపీలు - అన్బుమణి రామదాస్, ఎం షణ్ముగం, ఎన్ చంద్రశేఖరన్, ఎం మహ్మద్ అబ్దుల్లా, పి విల్సన్, వైకో - పదవీకాలం జూలై 25తో ముగియనుంది. తమిళనాడు అసెంబ్లీలో ప్రస్తుత బలం ప్రకారం, డీఎంకేకు 134 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు, ఆ పార్టీ ఆరు రాజ్యసభ స్థానాల్లో నాలుగు స్థానాలను గెలుచుకుంటుందని భావిస్తున్నారు. మిగిలిన రెండు స్థానాలు బీజేపీతో మళ్లీ చేతులు కలిపిన అన్నాడీఎంకేకు వెళ్లే అవకాశం ఉంది.

# 'పద్మశ్రీ' ఉద్యమాలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నా



న్యూఢిల్లీ,28 మే ( క్రాంతి న్యూస్ ):రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారం అందుకోవడం గర్వంగా ఉందని.. ఈ అవార్డు ఉద్యమాలకు దక్కిన గుర్తింపుగా భావిస్తున్నానని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు , పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. పద్మశ్రీ పురస్కారం ఎమ్మార్పీఎస్ శ్రేణులు, ఉద్యమానికి దక్కిన గౌరవమని, జాతికి అండగా ఉన్న సమాజానికి వచ్చిన గుర్తింపుగా భావిస్తున్నామని అన్నారు. లక్ష్యం కోసం పనిచేస్తే గుర్తింపు, గౌరవం వస్తుందనడానికి తనకు వచ్చిన పురస్కారమే నిదర్శనమని మంద కృష్ణ అన్నారు.

**బాధ్యత మరింత పెంచింది..**

కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని మోదీ, వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డి, చంద్రబాబు.. వర్గీకరణ లక్ష్యానికి చేయూతనిచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మంద కృష్ణ అన్నారు. పద్మశ్రీ పురస్కారం తన బాధ్యతను మరింత పెంచిందని, సమాజానికి రుణపడి ఉన్నామని, ఎమ్మార్పీఎస్ లక్ష్యం వర్గీకరణ అయినప్పటికీ సమాజం కోసం అనేక పోరాటాలు చేస్తున్నామని అన్నారు. కులాలు, మతాలు, రాజకీయాలకు సంబంధం లేకుండా స్వతంత్ర్యం అనంతరం అపరిష్కృతంగా ఉన్న అంశాలపై దృష్టి పెడతామన్నారు. ప్రజా ఆకాంక్షలకు అణుగుణంగా ముందుకు వెళతామని, మేధావులు, సంఘాలు, రాజకీయ వర్గాలతో చర్చించి భవిష్యత్ అజెండా రూపొందించుకుని ముందుకు వెళతామని స్పష్టం చేశారు. దేశంలో పెండింగ్ సమస్యలపై పోరాడతామని, ఆర్ఎస్ఎస్ నుంచి ఎర్రజెండా మేధావుల వరకు అందరితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంద కృష్ణ మాదిగ స్పష్టం చేశారు.

**ఎస్సీ ఉపవర్గీకరణలో మంద కృష్ణ కీలక పాత్ర..**

కాగా రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. సామాజిక కార్యకర్త, రాజకీయ నాయకుడైన మందకృష్ణ మాదిగ తన అవిశ్రాంత పోరాటంతో ఎస్సీ ఉపవర్గీకరణను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ఆమోదించడంలో కీలకపాత్ర పోషించారని అవార్డుతోపాటు అందజేసిన ప్రశంసాపత్రంలో రాష్ట్రపతి భవన్ పేర్కొంది.

# నోటి దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారా..?

హెల్త్ న్యూస్ ,28 మే ( క్రాంతి న్యూస్ ):నోరు, దంతాలు, చిగుళ్లను అందరూ ఆరోగ్యంగా ఉంచుకోవాలి. ఎల్లప్పుడూ శుభ్రతను పాటించాలి. లేదంటే నోరు దుర్వాసన వస్తుంది. నోటి దుర్వాసన అన్నది చాలా మంది ఎదుర్కొంటున్న సమస్యనే. ఇందుకు అనేక కారణాలు ఉంటాయి. నోరు, దంతాలు, చిగుళ్లను సరిగ్గా శుభ్రం చేసుకోకపోవడంతోపాటు చిగుళ్ల ఇన్ఫెక్షన్ ఉండడం ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. అలాగే నోరు తరచూ పొడిబారిపోవడం, వెల్లుల్లి, ఉల్లిపాయలు, పలు రకాల మసాలా దినుసులను అధికంగా తినడం, పొగాకును నమలడం లేదా పొగ తాగడం, చిగుళ్ల వ్యాధులు ఉండడం, సైనస్, టాన్సిల్స్, గ్యాస్, అసిడిటీ, కడుపు ఉబ్బరం ఉండడం, డయాబెటిస్ లేదా కిడ్నీ వ్యాధులు, లివర్ సమస్యలు ఉండడం వంటి అనేక కారణాల వల్ల నోటి దుర్వాసన వస్తుంటుంది. అయితే కొన్ని ఇంటి చిట్కాలను పాటిస్తే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. .



ఉప్పు, బేకింగ్ సోడా..

ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో పావు టీస్పూన్ లేదా అర టీస్పూన్ ఉప్పును వేసి బాగా కలిపి ఆ నీళ్లతో నోటిని పుక్కిలించాలి. 30 సెకన్ల పాటు ఇలా చేయాలి. రోజులో కనీసం 3 నుంచి 4 సార్లు ఇలా చేస్తుంటే నోటి దుర్వాసన తగ్గుతుంది. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. బేకింగ్ సోడా మిశ్రమం కూడా ఇందుకు అద్భుతంగానే పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో అర టీస్పూన్ బేకింగ్ సోడాను వేసి బాగా కలిపి ఈ మిశ్రమాన్ని మౌత్ వాష్ గా ఉపయోగించాలి. దీంతో సమస్య తగ్గుతుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను వేసి బాగా కలిపి ఈ మిశ్రమంతోనూ నోటిని 30 సెకన్ల పాటు పుక్కిలించాలి. ఇలా చేస్తున్నా కూడా నోటి దుర్వాసన నుంచి బయట పడవచ్చు.

దాల్చిన చెక్క..

దాల్చిన చెక్క ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలిస్తున్నా కూడా సమస్య తగ్గిపోతుంది. లవంగాలను కూడా ఇలాగే ఉపయోగించవచ్చు. లేదా నోట్లో ఒకటి రెండు లవంగాలను వేసుకుని బాగా నములుతూ చప్పరిస్తూ ఉండాలి. నోట్లో ఉండే బ్యాక్టీరియా నశించి నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. చిగుళ్ల ఇన్ఫెక్షన్ తగ్గుతుంది. పుదీనా ఆకులను నోట్లో వేసుకుని నమిలి మింగుతుండాలి. లేదా పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లతో నోటిని శుభ్రం చేసుకోవాలి. కొత్తిమీర ఆకులు కూడా నోటి దుర్వాసనను తగ్గించేందుకు చక్కగా పనిచేస్తాయి. భోజనం చేసిన అనంతరం గుప్పెడు సోంపును నోట్లో వేసుకుని బాగా నమిలి తింటున్నా కూడా నోటి దుర్వాసన తగ్గుతుంది.

నిమ్మజాతికి చెందిన పండ్లు..

నోటి దుర్వాసన సమస్య ఉన్నవారు నిమ్మజాతికి చెందిన పండ్లను తింటుండాలి. నారింజ, నిమ్మపండ్లు, ద్రాక్ష వంటి పండ్లను తింటుంటే సమస్య తగ్గిపోతుంది. భోజనంలో పెరుగును చేర్చుకోవాలి. ఇది నోటి దుర్వాసనకు కారణం అయ్యే బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది. దీంతో సమస్య తగ్గుతుంది. నోటి దుర్వాసన ఉన్నవారు రోజూ 2 సార్లు దంతాలను శుభ్రం చేయాలి. ప్రతి 3 నెలలకు ఒకసారి టూత్ బ్రష్‌ను మార్చాల్సి ఉంటుంది. దుర్వాసన వచ్చే ఆహారాలను తినడం మానేయాలి. వెల్లుల్లి, ఉల్లిపాయల వాడకాన్ని తగ్గించాలి. టీ, కాఫీ వంటి పానీయాలను తాగడం తగ్గించాలి. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చూసుకోవాలి. ఈ చిట్కాలను పాటిస్తుంటే నోటి దుర్వాసన పూర్తిగా తగ్గిపోతుంది.

# అశ్వగంధ అందించే ప్రయోజనాలు

హెల్త్ న్యూస్ ,28 మే ( క్రాంతి న్యూస్ ): ఆయుర్వేదంలో అనేక రకాల మూలికలు ఉన్నాయి. అవి అనేక ఔషధ విలువలను కలిగి ఉంటాయి. అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తాయి. వాటిల్లో అశ్వగంధ కూడా ఒకటి. దీని పేరు మీరు వినే ఉంటారు. అశ్వగంధనే ఇండియన్ జిన్సెంగ్ అని, వింటర్ చెర్రీ అని కూడా పిలుస్తారు. ఇది మనకు మార్కెట్‌లో ఎక్కువగా పొడి రూపంలో లభిస్తుంది. అశ్వగంధకు చెందిన వేర్లను పొడిగా తయారు చేసి మనకు విక్రయిస్తారు. దీన్ని రాత్రి పూట పాలలో కలిపి తాగాల్సి ఉంటుంది. అశ్వగంధ చూర్ణాన్ని రోజూ తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని ఆయుర్వేద వైద్య నిపుణులు చెబుతున్నారు. అనేక వ్యాధులను నయం చేసే శక్తి అశ్వగంధకు ఉందని వారు అంటున్నారు. అశ్వగంధ మనకు అనేక అద్భుతమైన లాభాలను అందిస్తుందని వారు చెబుతున్నారు.

ఒత్తిడి, ఆందోళనకు..

అశ్వగంధ ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తుంది. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. నేటి తరుణంలో చాలా మంది నిత్యం ఒత్తిడి, ఆందోళనను ఎదుర్కొంటున్నారు. అలాంటి వారు అశ్వగంధను వాడుతుంటే ప్రయోజనం ఉంటుంది. ఈ పొడిని తీసుకుంటే మైండ్ రిలాక్స్ అయి నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. అశ్వగంధ పొడిని తీసుకోవడం వల్ల శరీరం ఉత్సాహంగా మారుతుంది. యాక్టివ్‌గా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. ముఖ్యంగా రాత్రి పూట దీన్ని తీసుకుంటే మరుసటి రోజు మొత్తం ఉత్సాహంగా ఉంటారు.

పురుషుల శృంగార సామర్థ్యానికి..

శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు కండరాల నొప్పుల బారిన పడుతుంటారు. అలాంటి వారు అశ్వగంధ చూర్ణాన్ని పాలతో కలిపి తీసుకుంటే ఆయా నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. తిరిగి పనిచేసేందుకు కావల్సిన శక్తి శరీరానికి లభిస్తుంది. కండరాలు నిర్మాణమవుతాయి. దేహం చక్కని ఆకృతిని పొందుతుంది. అశ్వగంధను తీసుకోవడం వల్ల ఊపిరితిత్తులు ఆక్సిజన్‌ను మరింత ఎక్కువగా



శోషించుకుంటాయి. దీంతో ఊపిరితిత్తుల సామర్థ్యం సైతం పెరుగుతుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు వంటి శ్వాసకోశ సమస్యలు రాకుండా చూసుకోవచ్చు. అశ్వగంధ పురుషుల్లో శృంగార సామర్థ్యాన్ని పెంచుతుంది. ఇది వారి జననావయవాలకు రక్త సరఫరా జరిగేలా చూస్తుంది. దీంతో శృంగారంపై ఆసక్తి పెరుగుతుంది. వీర్యం వృద్ధి చెందుతుంది. సంతానం కలిగే అవకాశాలు మెరుగు పడతాయి.

మెదడు పనితీరుకు..

అశ్వగంధను తీసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగు పడుతుంది. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మతిమరుపు తగ్గుతుంది. అశ్వగంధ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ పొడిని తీసుకుంటే శరీరంలోని వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నుంచి ఉపశమనం లభిస్తుంది. డయాబెటిస్ ఉన్నవారికి కూడా అశ్వగంధ మేలు చేస్తుంది. దీన్ని తీసుకుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. అశ్వగంధ పొడి ఇమ్యూనిటీ పవర్‌ను పెంచుతుంది. దీని వల్ల సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యలకు చెక్ పెట్టవచ్చు. ఇలా మనకు అశ్వగంధ అనేక ప్రయోజనాలను అందిస్తుంది. అయితే దీన్ని తీసుకునే ముందు డాక్టర్ సలహాను పాటించాలి. కొందరికి ఇది పడకపోవచ్చు. కనుక డాక్టర్ సలహా మేరకు దీన్ని వాడుకుంటే మంచి ఫలితాలను రాబట్టవచ్చు.

# ఇవి తింటే రోజంతా మస్తు యాక్టివ్ గా ఉంటారు..!

హెల్త్ న్యూస్ ,28 మే ( క్రాంతి న్యూస్ ): ప్రతి రోజూ ఉదయం ఖాళీ కడుపుతో గుమ్మడికాయ గింజలు తినడం ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలు అందిస్తాయి. గుమ్మడికాయ గింజల్లో శరీరానికి అవసరమైన విటమిన్లు, మంచి కొవ్వులు, ఖనిజాలు ఉంటాయి. ఇవి ఉదయం తీసుకుంటే శక్తి పెరుగుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. రోజంతా చురుకుగా ఉండేందుకు తోడ్పడుతుంది. ఎముకల బలానికి ఇవి మంచిగా ఉపయోగపడతాయి.

గుమ్మడికాయ గింజల్లో ఉండే పోషకాలు

- ప్రోటీన్: 8.4 గ్రా
- ఫైబర్: 1.4 గ్రా
- కాల్షియం: 10.4 మి.గ్రా
- ఐరన్: 2.3 మి.గ్రా
- కార్బోహైడ్రేట్లు: 5.2 గ్రా
- జింక్: 1.8 మి.గ్రా
- పొటాషియం: 55.3 మి.గ్రా
- మెగ్నీషియం: 140 మి.గ్రా
- ఫాస్ఫరస్: 322 మి.గ్రా
- మాంగనీస్: 1.2 మి.గ్రా
- కొవ్వు: 11.2 గ్రాములు




ఉదయం ఖాళీ కడుపుతో గుమ్మడికాయ గింజలు తినడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందులో మెగ్నీషియం, జింక్, ఒమేగా 3 వంటి మంచి పోషకాలు ఉండడం వల్ల రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గుతుంది. గుండె సంబంధిత సమస్యల ప్రమాదం తక్కువగా ఉంటుంది.

ఈ గింజల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో హిమోగ్లోబిన్ తయారీకి సహాయపడుతుంది. శరీరంలో ఐరన్ తగ్గితే అలసట, బలహీనత వంటివి వస్తాయి. గుమ్మడికాయ గింజలు తినడం వల్ల ఈ ఐరన్ లోపం తగ్గుతుంది. రక్తహీనత నుండి రక్షణ లభిస్తుంది.

ఈ గింజల్లో శరీర మంట నివారణ లక్షణాలు ఉంటాయి. దీర్ఘకాలిక వ్యాధులు, మధుమేహం, థైరాయిడ్ వంటివి మంటకు కారణమవుతాయి. గుమ్మడికాయ గింజలు తినడం వల్ల ఈ మంట కొంతమేర తగ్గుతుంది.

ఈ గింజల్లో ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ ఆమ్లాలు అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ అనే హానికర మూలకాల నుండి శరీరాన్ని కాపాడతాయి. చర్మం, శరీరం ఆరోగ్యంగా ఉండటానికి ఇది అవసరం.

గుమ్మడికాయ గింజల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఖాళీ కడుపుతో తినడం వల్ల ఫైబర్ ను శరీరం సులభంగా గ్రహించగలుగుతుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలు తగ్గుతాయి. ఐరన్, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు వంటి ముఖ్యమైన పోషకాలు అందేలా ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో గుమ్మడికాయ గింజలను తినడం మంచిది.



# క్రీడలు





## సెంచరీ హీరో పంత్‌కు జరిమాన.. 30 లక్షల ఫైన్



స్పోర్ట్స్ న్యూస్ ,28 మే ( క్రాంతి న్యూస్ ):లక్నో సూపర్ గెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు .. 30 లక్షల జరిమానా విధించారు. ఐపీఎల్‌లో ఆర్సీబీతో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు స్లో ఓవర్ రేట్‌తో బౌలింగ్ చేసింది. ఈ నేపథ్యంలో లక్నో జట్టుకు ఫైన్ వేశారు. అయితే లక్నో ప్లేయర్లకు కూడా 12 లక్షల జరిమానా విధించారు. దీంట్లో ఇంపాక్ట్ ప్లేయర్ కూడా ఉన్నాడు. ఈ సీజన్‌లో ప్రవర్తనా నియమావళిని మూడోసారి లక్నో జట్టు ఉల్లంఘించినట్లు ఐపీఎల్ తన ప్రకటనలో తెలిపింది. అందుకోసమే పంత్‌కు 30 లక్షలు ఫైన్ వేసినట్లు చెప్పింది. లక్నో జట్టులోని మిగితా ఆటగాళ్లకు 12 లక్షలు లేదా 50 శాతం ఫీజులో కోత విధించనున్నారు.

హై స్కోరింగ్ గేమ్‌లో ఆర్సీబీ జట్టు ఆరు వికెట్ల తేడాతో లక్నోపై విజయం సాధించింది. రిషబ్ పంత్ సెంచరీ చేసినా తమ జట్టుకు విక్టరీని అందించలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో అతను 61 బంతుల్లో 118 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఆర్సీబీ ఈ గెలుపుతో క్వాలిఫయర్ 1కు వెళ్లింది. గురువారం చండీఘడ్‌లో ఆ జట్టు పంజాబ్ కింగ్స్‌తో ఆడనున్నది.

## సింధు, ప్రణయ్ శుభారంభం




స్పోర్ట్స్ న్యూస్ ,28 మే ( క్రాంతి న్యూస్ ): భారత స్టార్ షట్లర్లు పి.వి.సింధు, హెచ్.ఎస్.ప్రణయ్‌లు సింగపూర్ ఓపెన్ ప్రపంచ టూర్ సూపర్ 750 టోర్నీలో శు భారంభం చేశారు. మంగళవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో సింధు 21-14, 21-9తో వెన్ జాంగ్ (కెనడా)పై గెలిచి ప్రిక్వార్టర్‌ఫైనల్లోకి ప్రవేశించింది. మాళవిక బాన్సోద్ 21-14, 18-21, 11-21తో సుపనిద (థాయ్‌లాండ్) చేతిలో, రక్షిత శ్రీ 14-21, 8-21తో కిమ్ యున్ (కొరియా) చేతిలో, అన్మోల్ ఖార్బ్ 11-21, 22-24తో చెన్ యుఫెయ్ (చైనా) చేతిలో పరాజయం చవిచూశారు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో ప్రణయ్ 19-21, 21-16, 21-14తో రస్‌ముస్ గెమ్కీ (డెన్మార్క్)పై నెగ్గి ప్రిక్వార్టర్స్‌లో అడుగుపెట్టాడు. ప్రియాన్ను రజావత్ 21-14, 10-21, 14-21తో కొడయ్ నరవొక (జపాన్) చేతిలో, కిరణ్ జార్జ్ 19-21, 17-21తో వెంగ్ యాంగ్ (చైనా) చేతిలో ఓడారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల- తనీషా క్రాస్టో 18-21, 13-21తో చెంగ్ షింగ్- జాంగ్ షి (చైనా) చేతిలో, అశిత్ సూర్య- అమృత 11-21, 17-21తో యూచి షిమోగమి- సయాక హొబారా (జపాన్) చేతిలోబీ మహిళల డబుల్స్‌లో కవిప్రియ- సిమ్రన్ 4-21, 9-21తో బేక్ హా- లీ హీ (కొరియా) చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించారు.

## విజయోత్సవ ర్యాలీలో విషాదం



స్పోర్ట్స్ న్యూస్ ,28 మే ( క్రాంతి న్యూస్ ):ఫుట్‌బాల్ అభిమానులు అమితంగా ఇష్టపడే 'ప్రీమియర్ లీగ్'లో విజేతగా నిలిచి విజయోత్సవ ర్యాలీ తీస్తున్న ప్రముఖ ఫుట్‌బాల్ క్లబ్ లివర్‌పూల్ విక్టరీ పరేడ్ విషాదానికి దారితీసింది. ఈ లీగ్‌లో లివర్‌పూల్ జట్టు రికార్డుస్థాయిలో 20వ టైటిల్ గెలిచిన నేపథ్యంలో తమ అభిమాన ఆటగాళ్లను చూసేందుకు వేలసంఖ్యలో జనం తరలిరాగా.. వారిపై ఓ దుండగుడు కారుతో దూసుకురావడంతో ర్యాలీలో అపశృతి చోటుచేసుకుంది. లివర్‌పూల్‌లోని వాటర్ స్ట్రీట్ వద్ద జరిగిన ఈ ఘటనలో సుమారు 47 మందికి గాయాలవ్వగా వారిలో నలుగురి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు తెలిపారు. బాధితులలో నలుగురు చిన్నారులు కూడా ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పలువురు అభిమానులు.. హుటాహుటిన కారు వద్దకు వెళ్లి దుండగుడిని దాన్లోంచి బయటకు తీసి పోలీసులకు అప్పగించారు. ప్రమాదానికి కారణమైన నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఇది ఉగ్రవాద చర్య కాదని తెలిపారు. ప్రమాద ఘటనపై బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ స్పందిస్తూ.. లివర్‌పూల్ ఇలాంటి కఠిన సవాళ్లను ఎన్నో తట్టుకుని నిలబడిందని, దేశం మొత్తం వారికి అండగా ఉందని తెలిపారు.

## టీమిండియాతో టెస్టు సిరీస్.. ఇంగ్లండ్‌కు ఊహించని షాక్




స్పోర్ట్స్ న్యూస్ ,28 మే ( క్రాంతి న్యూస్ ): టీమిండియాతో టెస్టు సిరీస్‌కు ముందు ఇంగ్లండ్ ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఫాస్ట్ బౌలర్ గస్ అట్కిన్సన్ గాయం బారిన పడ్డాడు. జింబాబ్వేతో జరిగిన ఏకైక టెస్టు మ్యాచ్‌లో అట్కిన్సన్ తొడ కండరాలు పట్టేశాయి. అతడు గాయం నుంచి కోలుకోవడానికి రెండు వారాల సమయం పట్టనున్నట్లు తెలుస్తోంది. అతడు ప్రస్తుతం ఇంగ్లండ్ క్రికెట్ వైద్య బృందం పర్యవేక్షణలో ఉన్నాడు.

ఈ క్రమంలో వెస్టిండీస్‌తో జరగనున్న వన్డే సిరీస్‌కు అట్కిన్సన్ దూరమయ్యాడు. అతడు విండీస్‌తో టీ20లలో కూడా ఆడేది అనుమానమే. కాగా జూన్ 20న ప్రారంభమయ్యే భారత్-ఇంగ్లండ్ టెస్టు సిరీస్ సమయానికైనా 27 ఏళ్ల గస్ అట్కిన్సన్ ఫిట్‌నెస్ సాధిస్తాడో లేదో వేచి చూడాలి.

కాగా విండీస్‌తో వన్డేలకు ఇంగ్లండ్ క్రికెట్ జట్టు ఇప్పటికే స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ సేవలను కోల్పోయింది. గాయం కారణంగా ఆర్చర్ విండీస్ టూర్‌కు దూరమయ్యాడు. అతడి స్థానాన్ని లూక్ వుడ్‌తో ఇంగ్లండ్ సెలక్టర్లు భర్తీ చేశారు. ఇక ఇంగ్లండ్-విండీస్ మధ్య మూడు వన్డేల సిరీస్ గురువారం నుంచి ప్రారంభం కానుంది.

ఇంగ్లండ్ వన్డే జట్టు:

హ్యారీ బ్రూక్ (కెప్టెన్), జోస్ బట్లర్, విల్ జాక్స్, జో రూట్, బెన్ డకెట్, జోఫ్రా ఆర్చర్, గుస్ అట్కిన్‌సన్, టామ్ బాంటన్, జేకబ్ బెథెల్, బ్రైడన్ కార్స్, టామ్ హార్ట్లే, సాకిబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమీ ఒవర్టన్, ఆదిల్ రషీద్, జేమీ స్మిత్.

ఇంగ్లండ్ టీ20 జట్టు:

హ్యారీ బ్రూక్ (కెప్టెన్), రెహాన్ అహ్మద్, జేకబ్ బెథెల్, టామ్ బాంటన్, జోస్ బట్లర్, బ్రైడన్ కార్స్, లియామ్ డాసన్, బెన్ డకెట్, విల్ జాక్స్, సాకిబ్ మహమూద్, మాథ్యూ పాట్స్, జేమీ ఒవర్టన్, ఆదిల్ రషీద్, ఫిల్ సాల్ట్, ల్యూక్ వుడ్.

## భారత-ఎ జట్టు నుంచి తప్పుకున్న శుబ్‌మన్ గిల్..!

స్పోర్ట్స్ న్యూస్ ,28 మే ( క్రాంతి న్యూస్ ): ఇంగ్లండ్-భారత్ మధ్య ఐదు మ్యాచ్‌ల టెస్టు




సిరీస్‌కు సమయం అసన్నమవుతోంది. జూన్ 20 నుంచి ఈ హైవోల్టేజ్ సిరీస్ ప్రారంభం కానుంది. అయితే ప్రధాన సిరీస్‌కు ముందు భారత-ఎ జట్టు ఇంగ్లండ్ లయన్స్‌తో రెండు అనాధికారిక టెస్టు మ్యాచ్‌లు ఆడనుంది.

తొలి టెస్టు మే 30 నుంచి జూన్ 2 వరకు కాంటర్బరీ వేదికగా, రెండో టెస్టు నార్తాంప్టన్‌లో జూన్ 6 నుంచి 9 వరకు జరగనున్నాయి. అయితే ఈ అనాధికారిక టెస్టు సిరీస్‌కు ముందు టీమిండియా కొత్త టెస్టు కెప్టెన్ శుబ్‌మన్ గిల్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

ఇండియా- ఎ జట్టు నుంచి తప్పుకోవాలని గిల్ నిర్ణయించుకున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. ఈ సిరీస్‌కు ఎంపిక చేసిన భారత-ఎ జట్టులో గిల్ సభ్యునిగా ఉన్నాడు. ఇంగ్లండ్ కండీషన్స్‌కు అలవాటు పడేందుకు గిల్‌కు ఈ ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఉపయోగపడతాయని సెలక్టర్లు భావించారు.

ఐపీఎల్ ప్లే ఆఫ్స్ కారణంగా తొలి వార్మాప్ మ్యాచ్‌కు గిల్ దూరంగా ఉంటాడని, రెండవ ప్రాక్టీస్ మ్యాచ్ కోసం ఇండియా-ఎ జట్టులో చేరతారని భారత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో తెలిపాడు. కానీ ఇప్పుడు గత కొన్ని రోజుల నుంచి నిర్విరామంగా క్రికెట్ ఆడుతున్న గిల్‌కు విశ్రాంతి ఇవ్వాలని సెలక్టర్లు కూడా యోచిస్తున్నట్లు సమాచారం.


ఇక ఇప్పటికే భారత-ఎ జట్టు ఇంగ్లండ్‌కు పయనమైంది. ఈ జట్టు కెప్టెన్‌గా దేశవాళీ దిగ్గజం అభిమన్యు ఈశ్వరన్ వ్యవహరించనున్నాడు. జూన్ 13 నుంచి బెకెన్‌హామ్ వేదికగా మూడు రోజుల పాటు జరిగే ఇంట్రా స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్‌లో గిల్ పాల్గొనే అవకాశముంది.

ఇంగ్లండ్ పర్యటనకు భారత- ఎ జట్టు:

అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, ధృవ్ జురెల్ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్, ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), మానవ్ సుతార్, తనుష్ కోటియన్, ముఖేష్ కుమార్, ఆకాశ్ దీప్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, హర్ష్ దూబే

# స్టార్ దర్శకుడితో రామ్ చరణ్ సినిమా..?

రామ్ చరణ్ అప్‌కమింగ్ సినిమా గురించి ఓ వార్త నెట్టింట వైరల్‌గా మారింది. టాలీవుడ్ స్టార్ దర్శకుడితో ఆయన సినిమా చేయనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం ఈ హీరో బుచ్చిబాబు దర్శకత్వంలో నటిస్తున్న విషయం తెలిసిందే. దీని తర్వాత మాటల



మాంత్రికుడు త్రివిక్రమ్ తో ఓ సినిమా చేయనున్నట్లు బాక్సాఫీస్ వద్ద టాక్ వినిపిస్తోంది.

అగ్ర కథానాయకుడు వెంకటేశ్‌తో త్రివిక్రమ్ శ్రీనివాస్ సినిమా తీయనున్నారట. దీని తర్వాత రామ్ చరణ్‌తో చిత్రాన్ని ప్లాన్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ వచ్చే ఏడాదిలో పట్టాలెక్కనున్నట్లు సమాచారం. ఇప్పటికే చర్చలు కూడా ప్రారంభమయ్యాయని.. చరణ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు.

ప్రస్తుతం రామ్ చరణ్ 'పెద్ది' సినిమాతో బిజీగా ఉన్నారు. బుచ్చిబాబు దర్శకత్వంలో ఇది రానుంది. స్పోర్ట్స్ నేపథ్యంలో ముస్తాబవుతున్న ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీకపూర్ కథానాయిక. ఇప్పటికే దీనికి సంబంధించి 30 శాతం షూటింగ్ పూర్తయింది. ఆ తర్వాత సుకుమార్‌తో ఒక మూవీ ఉంది. దానితో పాటే త్రివిక్రమ్ సినిమా కూడా పట్టాలెక్కనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఈ కాంబో కుదిరితే అయితే బాక్సాఫీస్ రికార్డులు తిరగరాయడం ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.


# ఎప్పుడూ మనసు చెప్పేదే వింటాను: దీపికా పదుకొణె



ఎప్పుడూ తన మనసు చెప్పేదే వింటానన్నారు బాలీవుడ్ నటి దీపికా పదుకొణె . ఏ కార్యక్రమంలోనైనా సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచే ఆమె.. తాజాగా ఓ ఫ్యాషన్ షోలో హొయలొలికించారు. అక్కడ మీడియాతో మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "జీవితంలో బ్యాలెన్స్‌డ్‌గా ఉండాలంటే నిజాయతీ ముఖ్యం. నేను దానికే ప్రాధాన్యతనిస్తాను. క్లిష్ట పరిస్థితులు ఎదురైనప్పుడల్లా నా మనసు చెప్పేది వింటాను. ఆ తర్వాతే నిర్ణయాలు తీసుకుంటాను. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొంటాను" అని దీపికా చెప్పారు.

రెండు రోజులుగా దీపికా పేరు సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. తన సినిమాను లీక్ చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ ఒక స్టార్ డైరెక్టర్ చేసిన కామెంట్స్ ఆమెను ఉద్దేశించే అంటూ నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో నిజాయతీ గురించి దీపికా చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా ఆ వివాదాన్ని ఉద్దేశించే అనుకుంటున్నారు.

దీపికా చివరిసారిగా 'సింగం అగైన్ 'లో కనిపించారు. రోహిత్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో అజయ్ దేవ్‌గణ్, కరీనాకపూర్‌ఖాన్, రణ్‌వీర్‌సింగ్, అక్షయ్‌కుమార్‌లు కీలకపాత్రలు పోషించారు. దీనితో పాటు గతేడాది 'కల్కి 2898 ఏడీ'లో సుమతి పాత్రలో కనిపించి సందడి చేశారు. ప్రస్తుతం దీని సీక్వెల్ పనులు జరుగుతున్నాయి.



# ఫహాద్‌తో కలిసి పనిచేయాలనుకుంటున్నా!

## - అలియా భట్

మరికొద్ది రోజుల్లో 'ఆల్ఫా'తో తనలోని యాక్షన్ కోణాన్ని తెరపై ఆవిష్కరించడానికి ముస్తాబవుతోంది బాలీవుడ్ అందాల తార అలియా భట్ . ఇప్పుడామె మలయాళ విలక్షణ నటుడు ఫహాద్ ఫాజిల్‌తో నటించాలనుకుంటున్నట్లు తన మనసులోని మాటను బయటపెట్టింది. ఇటీవలే కేన్స్‌లో మెరిసిన ఈ భామ ఓ ఆంగ్ల మీడియాతో మాట్లాడుతూ ఫహాద్ పట్ల తనకున్న అభిమానాన్ని వ్యక్తం చేసింది. "ఫహాద్ నిజంగా నేను ఆరాధించే నటుల్లో ఒకరు. ఆయన చాలా అద్భుతమైన నటుడు. ఆయన నటించిన చిత్రాల్లో 'ఆవేశం' నాకు చాలా ఇష్టం. కచ్చితంగా అవకాశం వస్తే అతనితో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా" అని చెప్పుకొచ్చింది. "ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా సినిమాల్ని ఆస్వాదిస్తున్నారు ప్రేక్షకులు. అందుకే చిత్రపరిశ్రమలన్నీ ఒకే యూనిట్ అని మహమ్మారి రోజుల్లో తెలుసుకున్నా" అని అంది అలియా. ప్రస్తుతం 'లవ్ అండ్ వార్' సినిమా చిత్రీకరణలో ఉందామె.



# టాటూలు వేయించుకోకండి..

టాలీవుడ్ అగ్రతార సమంత రూత్ ప్రభు టాటూల విషయంలో తన అభిమానులకు కీలకమైన సలహా ఇచ్చింది. మీరు ఎప్పటికీ, ఎప్పటికీ టాటూ వేయించుకోవద్దు అని ఆమె చెప్పుకోచ్చారు. కాగా ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. గతంలో సమంత తన శరీరంపై మూడు టాటూలు వేయించుకున్న విషయం తెలిసిందే. వీటిలో రెండు ఆమె మాజీ భర్త నాగ చైతన్యకు సంబంధించినవి కావడం గమనార్హం. ఆమె తొలి సినిమా 'ఏ మాయ చేశావే' పేరులోని మొదటి అక్షరాలు YMC ఆమె మెడ వెనుక భాగంలో ఉన్నాయి. 'Chay' టాటూ: ఆమె పక్కటెముకల మీద నాగ చైతన్య ముద్దు పేరు 'Chay' అని పచ్చబొట్టు వేయించుకున్నారు. రెండు బాణాలు: ఆమె మణికట్టుపై రెండు బాణాల గుర్తు ఉంటుంది. దీని అర్థం "మీ స్వంత వాస్తవికతను సృష్టించుకోండి" . ఇదే టాటూ నాగ చైతన్యకు కూడా ఉంది.

అయితే నాగ చైతన్యతో విడాకుల తర్వాత, సమంత తన టాటూల పట్ల పశ్చాత్తాపాన్ని వ్యక్తం చేసింది. గతంలో ఇన్‌స్టాగ్రామ్ Q&A సెషన్‌లో ఒక అభిమాని టాటూ ఆలోచనల గురించి అడిగినప్పుడు, ఆమె తన అభిమానులకు సలహా ఇస్తూ "ఎప్పటికీ, ఎప్పటికీ టాటూ వేయించుకోవద్దు" అని చెప్పుకోచ్చింది.

Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com